News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :86 | ఖమ్మం | సోమవారం, మే 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




ఉద్వేగంగా విజయ్ తొలి ప్రసంగం



- ఉప్పొంగిపోయిన తల్లిదండ్రులు
- కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీ
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష
- అభిమానులు, కార్యకర్తలతో కిటకిటలాడిన నెహ్రూ స్టేడియం
- ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ రాజేంద్ర రర్లేకర్

## ప్రజల డబ్బు తాకను



- తప్పు చేయను.. చేసిన వారిని వదిలిపెట్టను
- పాలనలో సరికొత్త అధ్యాయం మొదలైంది
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్
- ప్రమాణం చేశాక భావోద్వేగ ప్రసంగం

# విజయ్.. అను నేను..

## ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం

దిస్ ఈజ్..
న్యూ బిగినింగ్

- ఆకలి కష్టాలు తెలిసిన వాడిని.. అందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తా
- విజయ్ కేబినెట్ లో ఏడుగురు టీవీకే ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చోటు

వివరాలు 2లో..

# తెలంగాణను నెంబర్ వన్ చేయడమే మా లక్ష్యం

- మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు... ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి
- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి




తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు.

వివరాలు 2లో..



# తెలంగాణలో బీజేపీ సర్కార్ రాబోతుంది

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ భారీ బహిరంగ సభ
- తెలంగాణలో భారీ మెజార్టీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్న మోదీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారని వ్యాఖ్యలు
- పశ్చిమ బెంగాల్ చారిత్రక విజయం ఇక్కడ కూడా ఉత్సాహం నింపిందని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 'ఎంఎంసీ'గా మారిందంటూ తీవ్ర విమర్శలు

వివరాలు 2లో..






## డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రగామి

- రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే శక్తివంతం
- ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- ధ్యాన్ మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయని వ్యాఖ్య



## పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి

- 15 మంది పోలీసులు మృతి..
- ముగ్గురికి గాయాలు
- ఘటన సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి

# ఈనెల 12న బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ



ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈనెల 12న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ సీనియర్లతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభాపక్షాల ఉప నాయకులు పాల్గొనున్నారు. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వం, పార్టీ ఇంచార్జీల నియామకంతో పాటు పార్టీ బలోపేతం వంటి ముఖ్య విషయాలపై చర్చ జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు ఇవాళ ఓ ప్రకటనలో వెల్లడించాయి.



## ప్రజాజీవితంలో చాలాకాలం ఉండాలి

### మీ ఆరోగ్యం జాగ్రత్త

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికెళ్లి పలకరించిన ప్రధాని

: 'సుదీర్ఘకాలం మీరు ప్రజాజీవనంలో ఉండాలి. మీపై ఎంతో బాధ్యత ఉంది. రాజకీయాల్లో, ప్రజాజీవనంలో ఉండే మనం ఆరోగ్యాన్ని శ్రద్ధగా కాపాడుకోవాలి' అని ప్రధాని నరేంద్ర మోదీ ఉప

వివరాలు 2లో..



## ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగిస్తాం

- కీలక దశకు చర్చలు..
- వెల్లడించిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- త్వరలోనే ఉక్రెయిన్ యుద్ధం దముగిసే అవకాశం ఉంది
- ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాం

# విజయ్.. అను నేను..

'ప్రభుత్వ పాలనపరంగా కొత్త అధ్యాయం మొదలైంది. దాని వాస్తవ రూపాన్ని చూద్దాం. లౌకికవాద, సామాజిక న్యాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దాం. ప్రజా సంక్షేమమే నా ప్రభుత్వ లక్ష్యం. అండగా ఉండండి. అందరూ నాతో కలిసి రండి' అని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. తనను ఆదరించిన ప్రజలకోసం.. విద్య, రేషన్, వైద్యం, తాగునీరు, రోడ్లు, బస్సు సేవలు వంటి వాటిపై ప్రాధాన్యంగా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఒక్క పైసా ప్రజాధనాన్ని కూడా తాకనని, అది తనకు అవసరం లేదనే విషయం అందరికీ తెలుసన్నారు. తాను తప్పుచేయనని, తప్పు చేసినవారు ఎంతటివారైనా, తన ప్రభుత్వంలో ఉన్నవారైనా సరే వదలనని స్పష్టంచేశారు. గెలిచాం కదా.. ఆట ఆడిద్దాం అనే ఆలోచన ఎవరిలోనైనా ఉంటే ఈ క్షణమే తుడిచేయాలని ఎమ్మెల్యేల్ని ఉద్దేశించి చెప్పారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ప్రమాణం చేశాక ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి విజయ్ ప్రసంగించారు. తాను ఎలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. 'ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురైనా నా వెంట నిలిచారు. సి.జోసెఫ్ విజయ్ అనే నేను.. అని చెప్పే స్థాయికి తీసుకొచ్చారు' అంటూ ప్రజల అభిమానాన్ని గుర్తుచేసుకున్నారు.

**విజయ్ మామ ఉన్నాడు..**

'అసత్య హామీలతో మోసం చేయను. ప్రజలకు తెలియకుండా చాటుమాటు పనులు చేయను' అని విజయ్ చెప్పారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఖజానా పూర్తిగా ఖాళీగా అయిందన్నారు. రాష్ట్ర పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. తన పాలనలో అందరూ బాగుంటారని, మైనారిటీలకు అండగా ఉంటానన్నారు. తాను కొందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపాలంటూ.. 'నా చిన్నారి స్నేహితులారా.. మీవల్లే ఇదంతా జరిగింది. మీ భవిష్యత్తు కోసం చాలా మంచి విషయాల్ని మీ విజయ్ మామ తీసుకొస్తాడు. విశ్వాసంతో ఉండండి' అని హామీ ఇచ్చారు.

**ఏఎంఎంకే ఎమ్మెల్యే మద్దతుపై వివాదం**

ప్రభుత్వ ఏర్పాటు సమయంలో ఒక వివాదం కూడా తెరపైకి వచ్చింది. మన్నార్గుడి ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ తమకు మద్దతు ఇచ్చారని టీవీకే పేర్కొనగా, ఆ పార్టీ అధినేత టీటీవీ దినక రన్ దీన్ని తీవ్రంగా ఖండించారు. టీవీకే వారు నకిలీ లేఖను సృష్టించారని, సంతకాన్ని ఫోర్జరీ చేశారని గవర్నర్కు ఫిర్యాదు చేశారు. కామరాజ్ ను కిడ్నాప్ చేశారని ఆరోపించారు. అయితే, కామరాజ్ స్వయంగా సంతకం చేస్తున్న వీడియో ను టీవీకే విడుదల చేసింది. కానీ, కామరాజ్ మీడియా ముందుకు వచ్చి తాను ఎవరికీ మద్దతు లేఖ ఇవ్వలేదని స్పష్టం చేయడంతో ఈ వ్యవహారం పోలీసుల వరకు వెళ్లింది.

**చిన్న పార్టీల మద్దతు కూడగట్టిన టీవీకే..**

తమిళనాడు ఎన్నికల ఫలితాలు మే 4న వెల్లడి కాగా.. 108 స్థానాలతో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ (118) లేకపోవడంతో విజయ్. కొంత ఇబ్బంది పడ్డారు? ఎంతలా ఉంటే తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ నాలుగు సార్లు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్తో భేటీ అయ్యారు. మద్దతు ఉందని లేఖలు ఇచ్చినా కొన్ని ఫేక్ లెటర్స్ అంటూ ప్రకటనలు రావడంతో ప్రమాణ స్వీకారం వాయిదా పడుతూ వస్తోంది. చివరకు చిన్న పార్టీలతో జరిపిన చర్చలు ఫలించి విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2), ఐయూఎంఎల్ (2) పార్టీలు విజయ్కు మద్దతు ప్రకటించాయి. దీంతో టీవీకే అధినేత విజయ్ బలం 120కి చేరింది. కాంగ్రెస్ మినహా మిగిలిన పార్టీలు బయటి నుండి మద్దతు ఇస్తూనే డీఎంకే కూటమిలో కొనసాగుతామని స్పష్టం చేశాయి. రాష్ట్రపతి పాలన రాకుండా ఉండాలనే ఉద్దే శంతోనే తాము మద్దతు ఇచ్చామని వీసీకే నేత తిరుమావళవన్ తెలిపారు. విజయ్ పాటు కొందరు నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏడుగురు టీవీకే నేతలు ఉండగా, ఇద్దరు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

**తొమ్మిదిమంది మంత్రులు.. శాఖలు**

టీవీకే అధినేత విజయ్ తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీ కారం చేశారు. పలువురు మంత్రుల శాఖలు కూడా ఖరారయ్యాయి. మొత్తం 9 మంది మంత్రులలో ఏడుగురు తమిళగ వెట్రి కళగం పార్టీకి చెందిన వారు కాగా, ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

సీఎం విజయ్ – హోం, ప్రజాపాలన శాఖలు
ఆధవ అర్జున్ – క్రీడలు, ఎక్సైజ్ శాఖ
సెంగొట్టాయన్ – పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్
వెంకట్రామన్ – పాఠశాల విద్యాశాఖ
ఎన్. ఆనంద్ – మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్
నిర్మల్ కుమార్ విద్యుత్ శాఖ
రాజమోహన్ – ఆదిద్రవిడ సంక్షేమ శాఖ
అరుణ్ రాజ్ – కమర్షియల్ ట్యాక్సెస్, రిజిస్ట్రేషన్
కీర్తన, టీకే ప్రభుకు శాఖలు కేటాయించాల్సి ఉంది.

# తెలంగాణలో బీజేపీ సర్కార్ రాబోతుంది

తెలంగాణలో తదుపరి ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం నాడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని, వారి కుటుంబ రాజకీయాలతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, అందుకే మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని పశ్చిమ బెంగాల్ ఎన్నికల విజయంతో ప్రారంభించారు. "నిన్న నేను బెంగాల్‌లో ఉన్నాను. అక్కడ తొలిసారి బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. భారీ మెజార్టీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది" అని గుర్తుచేశారు. ఈ చారిత్రక విజయం పట్ల ఉత్సాహం ఇక్కడ తెలంగాణలో కూడా కనిపిస్తోందని, ప్రతి బీజేపీ కార్యకర్తలో నూతనోత్తేజం ఉప్పొంగుతోందని అన్నారు. దేశం నలుమూలలా బీజేపీపై ప్రజల ఆశీస్సులు నిరంతరం పెరుగుతున్నాయని తెలిపారు. బీజేపీ అభివృద్ధి, సుపరిపాలన నమూనాకు ప్రజలు పదేపదే మద్దతు ఇస్తున్నారని చెప్పారు.

బెంగాల్‌లో కేవలం రాజకీయ పార్టీలు గెలవడం, ఓడిపోవడం జరగలేదని మోదీ అన్నారు. అక్కడి ప్రజలను ఒకరకంగా బానిసత్వపు సంకెళ్లలో బంధించిన రాజకీయాలను ప్రజలు ఓడించారని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ అవినీతిని పెంచిందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించిందని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా కాంగ్రెస్ నుంచే ఈ చెడులన్నింటినీ నేర్చుకుందని, వామపక్షాల చెడు అలవాట్లను కూడా అలవర్చుకుందని విమర్శించారు. ఇలాంటి భయంకరమైన రాజకీయ నియంతృత్వ నమూనాను బెంగాల్ ప్రజలు ఓడించారని, అందుకే దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయని తెలిపారు."ఈ దేశ రాజకీయాల్లో వస్తున్న మార్పునకు ఇది సంకేతం. ప్రజలు ఇప్పుడు కుటుంబ పాలన కంటే విశ్వాసాన్ని ఎంచుకుంటున్నారు" అని మోదీ అన్నారు. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధించిందని, పుదుచ్చేరిలో కూడా బీజేపీ–ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. "ఈ విజయాల తర్వాత తెలంగాణ ప్రజల మనోభావాలను నేను గమనిస్తున్నాను. ఈసారి తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వమే" అని అందరూ అంటున్నారని తెలిపారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు, ఆ ఇద్దరిలో ఒకరిని అందించిన గడ్డ తెలంగాణ అని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలోని ఎంపీలలో దాదాపు సగం మంది బీజేపీ వారేనని తెలిపారు. తెలంగాణ ప్రజలు, రాష్ట్ర బీజేపీ కార్యకర్తలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు దేశాన్ని విడదీసే విభజన, ద్వేషపూరిత రాజకీయాలకు ప్రధాన కేంద్రంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వామపక్ష పార్టీల కంటే వామపక్షంగా... అంటే, పక్కా వక్రీకరించిన మావోయిస్టుగా మారింది. ముస్లిం లీగ్ కంటే కరడుగట్టిన ముస్లిం లీగర్‌గా తయారైంది. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని 'ఎంఎంసీ' అని పిలుస్తున్నారు, అంటే ముస్లిం లీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్ అని అర్థం" అని వివరించారు. ఎన్నికలకు ముందు తప్పుడు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిపోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అని ప్రధాని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ తన వాగ్దానాలను మరచిపోయిందని, ఇప్పుడు తెలంగాణలో కూడా అదే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటున్నప్పటికీ, మావోయిస్టులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. అభివృద్ధి చెందిన భారత్‌తో సమానంగా తెలంగాణ, హైదరాబాద్ కూడా పురోగమించేలా చూడటమే తమ ప్రయత్నమని, అందుకోసం వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే అవకాశం లభించిందని తెలిపారు. ఈ సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీ కె. లక్ష్మణ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ వేదికపై డప్పు కొట్టి ఉత్సాహ పరిచారు.

# తెలంగాణను నెంబర్ వన్ చేయడమే మా లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు.

ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్–మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# ప్రజాజీవితంలో చాలాకాలం ఉండాలి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో అన్నారు. ప్రధాని హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాసానికి వచ్చారు. పవన్, ఆయన సతీమణి అనా కొణిదెల ప్రధానికి సాదర స్వాగతం పలికారు. పవన్ ఆయన చేయిపట్టుకుని ఇంట్లోకి తోడ్కొని వెళ్లారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను అందుకు కారణాలేమిటని ప్రధాని ఆరా తీశారు. 'కొన్నేళ్లుగా చేసిన పర్యటనల్లో రేగిన దుమ్ము, ధూళి సైనస్‌లోకి చేరాయి. అవి ఒక గట్టి బాల్ మాదిరిగా మారిపోయి ఇబ్బంది కలిగించాయి. ఇన్‌ఫెక్షన్ అయింది. కంటిపైనా ప్రభావం చూపింది. దీంతో ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ చేశారు' అని పవన్ వివరించారు. ఇంకా ఏమైనా ఆరోగ్య సమస్యలున్నాయా అని మోదీ అడిగారు. 'గతంలో సినిమా షూటింగ్‌ల సమయంలో భుజాల దగ్గర కండరాలకు తగిలిన గాయాలు ఇప్పుడు ఇబ్బంది పెడుతున్నాయి. రొటేటర్ కఫ్ ఇంజురీ అని వైద్యులు చెప్పారు. వాటికీ శస్త్రచికిత్సలు అవసరం. స్పైనల్ కార్డుకు సంబంధించి సమస్య ఉంది' అని పవన్ చెప్పారు. 'మీరు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు. సమాజానికి మీరు చేయాల్సింది ఎంతో ఉంది' అంటూ మోదీ ఆయనకు పలు ఆరోగ్య సూచనలు చేశారు.

**మార్క్.. నీ గురించి ఎంతో కంగారుపడ్డాం**

పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ప్రధానికి తాను తయారు చేసిన స్వాగత కార్డు, ధన్యవాదాల కార్డు అందించారు. మోదీ ఆ బాబును దగ్గరకు తీసుకున్నారు. 'నీ కోసం అప్పుడు ఎంత కంగారుపడ్డామో తెలుసా' అంటూ గతంలో సింగపూర్‌లో వేసవి శిక్షణ శిబిరంలో అగ్నిప్రమాదంలో అతను చిక్కుకున్న క్షణాలను గుర్తు చేసుకున్నారు. తర్వాత పవన్ సతీమణి అనా కొణిదెలతో ప్రధాని మాట్లాడారు. వీరి మధ్య కొన్ని రష్యన్ పదాలు కూడా దొర్లాయి. ప్రధానిగా తాను ప్రమాణస్వీకారం చేసినప్పుడు పవన్‌తో పాటు అనా వచ్చిన సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

**అకీరా.. ఏం చేస్తున్నావ్?**

తర్వాత పవన్ కుమారుడు అకీరానందన్‌తో ప్రధాని మాట్లాడారు. ఏం చేస్తున్నావని అడగ్గా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటున్నట్లు అకీరా చెప్పారు. మీ నాన్నలా నువ్వు కూడా అదే వైపు ఎందుకు, వేరే ప్రయత్నించాల్సింది కదా అని మోదీ వ్యాఖ్యానించారు. స్పోర్ట్స్, షూటింగ్ అంశాల్లోనూ శిక్షణ తీసుకుంటున్నానని అకీరా చెప్పారు. ప్రఖ్యాత హిందీ కవి రాంధారి సింగ్ దినకర్ కవిత్వాన్ని అకీరా ప్రధానికి వినిపించి ఆ అర్థం కూడా హిందీలోనే విశ్లేషించి చెప్పారు. ఆ హిందీ కఠినమైనదని, అది చెప్పడంతో పాటు దాని అర్థం కూడా అంతే చక్కని హిందీలో వివరించినందుకు ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. పవన్ కుమార్తె ఆద్యతోనూ మాట్లాడారు. ఆద్య అమ్మమ్మకు గుజరాతీ మూలాలున్నాయి. వీరి మధ్య అందుకు సంబంధించి కొద్దిసేపు చర్చ జరిగింది. పవన్ మరో కూతురు పొలినా అంజనాతో ప్రధాని ఇంగ్లిష్‌లో మాట్లాడారు. హిందీ తెలియదా అని ప్రశ్నించారు.

## పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి



పాకిస్తాన్‌లో భారీ ఆత్మాహుతి దాడి జరిగింది. బన్ను ప్రాంతంలోని ఒక పోలీస్ చెక్‌పోస్టు వద్ద శనివారం రాత్రి జరిగిన ఆత్మాహుతి దాడిలో 15 మంది పోలీసులకు మరణించారు. మరో ముగ్గురికిపైగా గాయపడ్డారు. అంతర్జాతీయ మీడియా కథనం ప్రకారం.. బన్ను ప్రాంతంలోని ఫతే ఖేల్ పోలీస్ చెక్‌పోస్టు వద్దకు పేలుడు పదార్థాలతో కూడిన ఒక వాహనం శనివారం రాత్రి దూసుకొచ్చింది. ఆ వెంటనే పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడ విధులు నిర్వహిస్తున్న 15 మంది పోలీసులు మరణించారు. వాహనంలో పేలుడు పదార్థాలు భారీగా ఉండటంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా మంది పోలీసులు చాలా దూరం ఎగిరిపడ్డారు. కొందరు పోలీసులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి మృతదేహాల్ని బయటకు తీశారు. ఈ ఘటనతో అక్కడి నిర్మానం పూర్తిగా కూలిపోయింది. గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. రాత్రంతా సహాయక చర్యలు చేపట్టినట్లు స్థానిక డీఐజీ సజ్జాద్ ఖాన్ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిలో పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో చుట్టుపక్కల చాలా దూరం వరకు నివాసాలు, ఇతర బిల్డింగులు కూడా ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు. కొన్ని చోట్ల పేలుడు తీవ్రతకు ఇంటి పైకప్పులు కూడా కూలిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సహాయక చర్యలు చేపడుతుండగా, ఉగ్రవాదులు మళ్లీ దాడి చేసే అవకాశం ఉందన్న భయంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో పోలీసుల్ని మోహరించినట్లు చెప్పారు. ఈ ఘటనను స్థానిక నేతలు ఖండించారు. మరోవైపు తాము పది చోట్ల దాడులకు పాల్పడినట్లు బలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ సంస్థ ప్రకటించుకుంది.

## ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగిస్తాం



నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. శనివారం రష్యాలోని మాస్కోలో జరిగిన విక్టరీ డే సెలబ్రేషన్స్‌లో పుతిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఉక్రెయిన్ యుద్ధం ముగిసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ యుద్ధం ముగించేందుకు యురోపియన్ యూనియన్‌తో కూడా చర్చలు జరుపుతానని పుతిన్ వెల్లడించాడు. ఈయూ అండతోనే ఉక్రెయిన్.. రష్యాపై యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా యురోపియన్ యూనియన్ (ఈయూ)తో చర్చల కోసం జర్మనీ మాజీ ఛాన్సలర్ గెర్హార్డ్ ష్రోడెర్ పేరును పుతిన్ సూచించారు. ఈ చర్చల ద్వారా ఈయూతో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో కూడా పుతిన్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో కాల్పుల ఒప్పందానికి అంగీకరించారు. అలాగే, రెండు దేశాల మధ్య 1,000 మంది సైనిక ఖైదీల అప్పగింతకు కూడా అంగీకరించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా, యుక్రెయన్ మధ్య కుదిరిన కీలక ఒప్పందం ఇది. ఈ యుద్ధం 2022, ఫిబ్రవరిలో ప్రారంభమైంది. నాలుగేళ్లైనా ఇంకా యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధంలో రష్యాకు ఉత్తర కొరియా సైన్యం కూడా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. తాజాగా మాస్కోలో జరిగిన విక్టరీ పెరేడ్‌లో కొరియా సైనికులు కూడా పాల్గొనడం ఈ ప్రచారానికి బలం చేకూర్చింది.

## ఒకే చెట్టుకు 14 రకాల మామిడి పండ్లు

## చూసేందుకు జనం క్యూ- ఓ రైతు ప్రయోగాల ఫలితం

ఏ రకం మామిడి చెట్టుకు ఆ రకం మామిడి పండ్లే కాస్తాయి. కానీ ఓ ప్రగతిశీల రైతు ఇంటి ప్రాంగణంలో ఉన్న మామిడి చెట్టుకు ఏకంగా 14 రకాల మామిడి పండ్లు కాస్తాయి. అత్యంత అరుదైన దేశీయ రకాల మామిడి పండ్లు ఈ చెట్టుకు కాస్తున్నాయి. సాధారణంగానైతే మామిడి సీజన్ 2–3 నెలలే. కానీ ఈ స్పెషల్ మ్యాంగో ట్రీపై 14 రకాల పండ్లు వేర్వేరు సమయాల్లో పూతకు, కాపునకు వస్తాయి. దాదాపు 6 నెలల పాటు నిరంతరం ఏదో ఒక రకం మామిడి పండ్లను ఈ చెట్టు ఇస్తూనే ఉంటుంది. ఇంతకీ ఈ విశిష్టమైన వృక్షం ఎక్కడుంది? దీనికి 14 రకాల మామిడి పండ్లు ఎలా కాస్తున్నాయి? ఇందుకోసం ఆ ప్రగతిశీల రైతు ఏం చేశారు? ఈ కథనంలో తెలుసుకుందాం. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా గిర్ కేసర్ రకం మామిడి పండ్ల తోటలకు నిలయం. ఈ జిల్లాలోని ధారి తాలూకా దిటాలా గ్రామానికి చెందిన ఓ ప్రగతిశీల రైతు పేరు ఉకాభాయ్ భట్టి. ఆయన ఇంటి ప్రాంగణంలో ఒక దేశీయ మామిడి చెట్టు ఉంది. ఆ చెట్టుపైనే 14 రకాల మామిడి పండ్లను పండించాలని ఉకాభాయ్ భావించారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా మల్టిపుల్ టాప్ వర్కింగ్ అనే ప్రత్యేకమైన అంటుకట్టే పద్ధతిని ఆయన ఉపయోగించారు. దేశీయ మామిడి చెట్టుకు ఉన్న ప్రధానమైన లావుపాటి కొమ్మలను కొంత ఎత్తులో కత్తిరించారు. కత్తిరించిన కొన్ని రోజులకు ఆ గాయాల భాగాల నుంచి కొత్తగా లేత కొమ్మలు పుట్టుకొచ్చాయి. గుజరాత్‌లోని ప్రసిద్ధ గిర్ కేసర్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 14 రకాల నాణ్యమైన మామిడి చెట్ల కొమ్మలను ఉకాభాయ్ సేకరించారు. చెట్టుకు ఉన్న 14 వేర్వేరు కొత్త కొమ్మలపై, సేకరించిన 14 రకాల మామిడి కొమ్మలను విడివిడిగా అంటుకట్టారు. ఒక కొమ్మపై కేసర్, ఇంకొక కొమ్మపై అల్ఫోన్సో, మరో కొమ్మపై లంగ్డా ఇలా ప్రతీ కొమ్మకూ ఒక రకాన్ని అమర్చి గ్రాఫ్టింగ్ టేప్‌తో గాలి చొరబడకుండా గట్టిగా కట్టేశారు. కొన్ని వారాల్లోనే ఆ 14 రకాల కొమ్మలు ప్రధాన వృక్షంతో పూర్తిగా కలిసిపోయి, ఆ చెట్టు నుంచి వచ్చే పోషకాలతో స్వతంత్రంగా పెరగడం ప్రారంభించాయి. ఆయా గ్రాఫ్టింగ్ జాయింట్ల కింద వచ్చే నాటు చిగుళ్లను ఆయన ఎప్పటికప్పుడు తుంచేస్తూ, కేవలం అంటుకట్టిన రకాలే పెరిగేలా జాగ్రత్త పడ్డారు. ఈ విధంగా ఒకే చెట్టుపై 14 రకాల మామిడి పండ్లను ఉకాభాయ్ విజయవంతంగా పండించారు. గుజరాత్‌లో మామిడి సీజన్ మార్చి నెల మధ్య నుంచి జూన్ వరకు ఉంటుంది. ఈ సీజన్ మే నెలలో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఏటా మామిడి సీజన్‌లో ఉకాభాయ్ ఇంట్లోని చెట్టు వివిధ రంగులు, ఆకారాలు, రుచులతో కూడిన మామిడి పండ్లతో కళకళలాడుతుంటుంది. సాధారణంగా మామిడి సీజన్ 2 నుంచి 3 నెలలు మాత్రమే ఉంటుంది. కానీ ఈ చెట్టుపై ఉన్న 14 మామిడి రకాలు వేర్వేరు సమయాల్లో పూతకు, కాపునకు వస్తాయి.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనం పట్టివేత -- ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ

- 03 ఆవులు, టాటా వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం
- ఆవులను సురక్షితంగా గోశాలకు తరలింపు
- పశువుల అక్రమ రవాణా చేసిన వారిపై చర్యలు తప్పవు
- ఇచ్చోడ సిఐ సిహెచ్ రమేష్




**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి**
ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బక్రీద్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద శనివారం తెల్లవారుజామున పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ నుండి నిర్మల్ వైపు వెళు_న్న వాహనం నంబర్ ను తనిఖీ చేయగా, అందులో (03) ఆవులను అత్యంత క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.
వాహనంలో ఆవుల మెడలు, కాళ్లు తాళ్లతో బిగించి, శ్వాస తీసుకోవడానికి కూడా వీలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే వాహన డ్రైవర్ మరియు పశువుల యజమానిని అదుపులోకి తీసుకుని విచారించారు.
నిందితుల వివరాలు:
1. షారుఖ్ ఖురేషి, నివాసం -- నిర్మల్.
2. మహ్మద్, నివాసం -- గుడిహత్నూర్.
విచారణలో బజార్‌హత్నూర్ మండలం అనంతపూర్ గ్రామంలో తక్కువ ధరకు ఆవులను కొనుగోలు చేసి, నిర్మల్‌లోని కబేళాకు తరలించి అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో ఈ అక్రమ రవాణా చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారని ఇచ్చోడ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు.
ఈ కేసులో పోలీసులు (03) ఆవులు, టాటా వాహనం, నిందితుడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఆవులను సురక్షితంగా బజార్‌హత్నూర్ లోని శ్రీరామ్ గోశాలకు తరలించారు.
ఈ సందర్భంగా ఇచ్చోడ సి.ఐ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా, క్రూరమైన పద్ధతుల్లో పశువులను తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా కబేళాలకు తరలించే ఉద్దేశంతో చేసే గోవుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పశువుల పట్ల క్రూరంగా వ్యవహరించేవారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

- మున్సిపాలిటీలో పారిశుధ్యనీ గాలికి వదిలేసిన మున్సిపల్ చైర్మన్ ఢ కమిషనర్?
- గత 3 రోజుల నుంచి డివైడర్ పక్కన, రోడ్డు మీద చెత్త అలానే ఉన్న పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ ఢ మున్సిపల్ చైర్మన్.



**సికే న్యూస్ జోగులంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**
జోగులాంబ గద్వాల జిల్లా:జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం రోడ్డులో గల మెయిన్ రోడ్డు డివైడర్ పక్కల పారిశుధ్యశీ నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. ప్రధాన రోడ్డులో డివైడర్ పక్కన గత మూడు రోజుల నుంచి చెత్త, ఎండుగడ్డి, వ్యర్థాలు అలానే పేరుకుపోయి ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ ఏ మాత్రం ఈ దుస్థితిని పట్టించుకోవడం లేదని గద్వాల పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై చెత్త వల్ల వాహనదారులకు ఇబ్బందిగా ఉండటంతో పాటు, దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపాలిటీ చైర్మన్ స్పందించి రోడ్డు డివైడర్ పక్కన ఉన్నటువంటి చెత్తచెదారాన్ని అలాగే కొన్ని వార్డులలో చెత్త చెదారశీ పేరుకుపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్న వాటిని తొలగించాలని వార్డు ప్రజలు కోరుచున్నారు.ఢ

### ఫైర్ ఇంజిన్ ను ఢీకొన్న =ుజ బస్సు.. ప్రయాణికులకు గాయాలు.




**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**గద్వాల మండలం పరుమాల స్టేజ్ సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు అగ్నిమాపక వాహనాన్ని ఢీ కొట్టింది. గద్వాల నుంచి అయిజకు వెళ్తున్న ఆర్టీసి బస్సు ముందుగా వెళ్తున్న ఫైర్ ఇంజిన్ వాహనాన్ని ఢీకొట్టడంతో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నూతన బస్టాండ్ మంజూరు చేయాలని పోలంపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలనివినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మే 10 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం పోలంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజు హైదరాబాద్ లో తన స్వగృహంలో రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామంలో ఉన్న తమ సమస్యలను గ్రామం నుండి చేగుంటకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని, నూతన బస్టాండ్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు, వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పందించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు కర్రే స్వామి, వెంకటేశం పాల్గొన్నారు.

### పిఎసిఎస్ నూతన చైర్మన్ గా ఎన్నుకోబడిన ఇమాంపురం మద్దిలేటి



**సి కె న్యూస్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం,.
అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న పిఎసిఎస్ చైర్మన్ గా ఇమాంపురం మద్దిలేటి ఎన్నికైన సందర్భంగా గౌరవనీయులైన అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసిఎస్ చైర్మన్ మద్దిలేటి ఈ కార్యక్రమంలో చైర్మన్ పిండి జయరాముడు, మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ ఇన్చార్జి సీఈవో శ్రీనివాసులు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సేవలో అమ్మ జ్ఞాపకం.. మాతృమూర్తుల ఆరోగ్యమే లక్ష్యం!

**మాజీ జెడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య.**



**సికే న్యూస్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ నవీన్ యాదవ్ గారితో కలిసి సేవలో పాల్గొన్న సరిత తిరుపతయ్య.
అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా.జూబ్లీహిల్స్ నియోజకవర్గం మోతినగర్, ఎర్రగడ్డ పరిసర ప్రాంతాల ప్రజల కోసం సరళాదేవి ఫౌండేషన్ మరియు గౌతమ్ న్యూరో కేర్ సంయుక్త ఆధ్వంఅఎ ్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది.
గౌరవనీయులు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు శ్రీ నవీన్ యాదవ్ తో కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి, వైద్య సేవలను పర్యవేక్షించడం సంతోషాన్ని ఇచ్చింది. మన కుటుంబాల సౌభాగ్యానికి మూలస్తంభాలైన తల్లుల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడమే ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.
నాడు తన తల్లి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించిన నిర్వాహకులు ఐతీ"ఉదయ్ గౌతమ్, ఐతీ"అల్లూరి నీరజకి అభినందనలు తెలిపారు . ప్రజా ఆరోగ్యమే పరమావధిగా మా అడుగులు ఎప్పుడూ మీ సేవలోనే.
ప్రాంతం ఏదైనా.. లక్ష్యం ఒక్కటే, అది ప్రజా సేవ!

## రిసెప్షన్ వేడుకలు హాజరైన ఎమ్మెల్యే వరలక్ష్మి రెడ్డి.



**సీకే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్, మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో, కె. టి దొడ్డి మండలం పరిధిలో చింతలకుంట గ్రామంలో రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేట నందు స్టార్ ఫంక్షన్ హాల్ లో వివాహం (నిఖాఊ) వేడుకలు పాల్గొని నూతన దంపతులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆశీర్వదించి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో్రాజూ ఛైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బందారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు విక్రమ్ సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బజారి, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, మోహన్ గౌడ్, సవారన్న,వంట భాస్కర్, ఆలీ, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం టు గంధసిరి మరియు గంధసిరి టు ఖమ్మం బస్ సర్వీస్ ప్రారంభం.

- 11.05 2036 నుండి
- పందిళ్ళపల్లి, మత్కేపల్లి, వల్లపురం, గంధసిరి గ్రామ ప్రజలకు శుభవార్త




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రజల ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరింది. లితెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దీప్తుఫ్ఱ ఎఱనెతీఖుఎుఖతీఖు ఆదేశాల మేరకు రేపటి నుండి ఖమ్మం -- గంధసిరి, గంధసిరి టు ఖమ్మం మధ్య కొత్త తెలంగాణ ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం కానుంది.
మార్గం:
ఖమ్మం పందిళ్ళపల్లి మత్కేపల్లి వల్లపురం గంధసిరి
గంధసిరి వల్లపురం మత్కేపల్లి పందిళ్ళపల్లి ఖమ్మం
బస్సు సమయాలు:
ఖమ్మం నుండి బయలుదేరు సమయం:
ఉదయం 7:15 గంటలకు
మధ్యాహ్నం 3:40 గంటలకు
గంధసిరి నుండి ఖమ్మం బయలుదేరు సమయం:
ఉదయం 8:30 గంటలకు
సాయంత్రం 5:00 గంటలకు
ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నాము.
ఎన్నో సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మత్కేపల్లి, వల్లపురం గ్రామాలకు ఇప్పుడు ఆర్టీసీ బస్సు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## భద్రాచలంలో 17.650 కేజీల గంజాయి పట్టివేత.

రెండు స్కూటీలు స్వాధీనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 10,**
భద్రాచలంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రెండు స్కూటీలలో భారీ మొత్తంలో ఎండు గంజాయి పట్టు బడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఈఎస్ కే. తిరుపతి ఆదేశాల మేరకు శనివారం భద్రాచలం ఆర్టీఏ కార్యాలయం సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వస్తున్న టీవీఎస్ జూపిటర్ స్కూటీ (టీజీ 30 4932)ను ఆపి తనిఖీ చేయగా అందులో 5.360 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. ఈ కేసులో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరికి చెందిన ఉడుత నవీన్, కొండాపురానికి చెందిన పంజాల మణికంఠలను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఒడిశా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అదే ప్రాంతంలో అనుమానా " స్పదంగా పార్క్ చేసి ఉన్న సుజుకి యాక్సెస్ స్కూటీ (ఏపీ 40 జేబీ 2097)ను పరిశీలించగా అందులో మరో 12.290 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. ఆ స్కూటీకి సంబంధించిన వ్యక్తుల కోసం అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మొత్తంగా రెండు స్కూటీలలో 17.650 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు, రెండు వాహనాలు, ఒక సెల్ఫోన్తో కలిపి సుమారు రూ. 10,52,500 విలువైన వస్తువులను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్కు తరలించి విచారణ చేపట్టారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్ పాటు కానిస్టేబుళ్లు వెంకన్న, శివకుమార్, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.ఢ

### రిసెప్షన్ వేడుకలకు హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి.బాసు హనుమంతు నాయుడు.



**సి కె న్యూస్. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.**
గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో,గట్టు మండల కేంద్రంలో మరియు మిట్టదొడ్డి గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు..
ఈ కార్యక్రమంలో నూర్ పాషా,తీం వెంకటేష్,ఎస్.రాము నాయుడు,నాగరాజు శెట్టి, మద్దిలేటి,రోల్లి కృష్ణ,కంగారు తిమ్మప్ప, నరసింహులు, సిద్ధు,రవి,మధుసూదన్,ఆంజనేయులు,తిమ్మప్ప, వీరేష్, రాము, అంజి,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

| జిల్లా కలెక్టర్ అంకిత్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 10,**నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించ బడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్ మంగళగూడెం వారి ద్వారా ఉచిత భోజనం పంపిణీ



**సి కే న్యూస్ ఖమ్మం:** ఆదివారం నాడు నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చే ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం ఖమ్మం ప్రాంతంలో రైల్వే స్టేషన్ పరిసరాల లో జరిగినది. సుమారు 70 మందికి ప్రతి నెల ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చడం జరుగుతుంది. దీనికి సహకరించిన వారు కర్నే జ్యోతి కుమార్ పద్మ తార వారి జ్ఞాపకార్థంగా వారి కుమార్తె ప్రతిభ మరియు వారి మనవడు నీల్ కర్నే అను వారి కుటుంబ సభ్యులు వారి ఆర్థికసహాయమును ఈ ట్రస్ట్ కు పంపించారు ఈ ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రస్ట్ ట్రెజరర్ మాధవి, పున్న రామారావు, పున్న వెంకటలక్ష్మి తోకల వెంకన్న, తోకల నాగరాజు ,రుద్ర రేణుక, తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, లింగనబోయిన స్వాతి మరియు కొందరు స్త్రీలు పాల్గొన్నారు.

## అకలి అందరి గ్రూప్‌కు ఐదేళ్ల సేవా ప్రస్థానం పూర్తి

- మదర్స్ డే సందర్భంగా మాతృమూర్తులకు శుభాకాంక్షలు..

చినమండవలో ఘనంగా వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : ఎంతోమందికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన "అకలి అందరి గ్రూప్" విజయవంతంగా ఐదు వసంతాలు పూర్తి చేసుకుని ఆరో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చినమండవ గ్రామంలో శనివారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.

గ్రూప్ తరపున సహాయం అందుకున్న జాలా క్రిస్టియనమ్మ చేత కేక్ కట్ చేయించగా, ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ సభ్యులు బేబీరాణి, కల్యాణి, భద్రమ్మ పాల్గొని కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలిపారు. ఇదే సందర్భంగా మదర్స్ డేను పురస్కరించుకొని గ్రామంలోని మాతృమూర్తులందరికీ గ్రూప్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకున్న అకలి అందరి గ్రూప్ అనేక మంది అవసరాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవాభావాన్ని చాటుకుంటోందని సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండేపూడి మదన్, ఆలేటి గోపి, పడిశాల గోపి, పడిశాల ముత్తారావు, భహేటం ఫణిరాజు, వనం రాంప్రకాశ్, పోట్ల తేజ, మోచర్ల సూర్యప్రకాశ్, విజయ్, అనిల్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 10,**శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీకుమారి పర్యవేక్షించినారు.

పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.

కావున, తమరు తమ దినపత్రికలో వార్తలు ప్రచురించి భక్తులకు సమాచారం అందించవలసినదిగా కోరుచున్నాము.

## పామాయిల్ తోట దహనం కేసు నమోదు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 10,**అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాయం నరసింహారావు కు చెందిన పామాయిల్ తోట కాలిపోయినది. అతనిపక్క చేను రైతు పాయం రాజారావు పత్తి పంటను నరికి నిప్పు అంటించడం వలన అట్టి నిప్పు పక్కనే ఉన్న పామాయిల్ తోటకూడా అంటుకుని పంట మరియు డ్రిప్స్ పైపులు కాలిపోవడం జరిగినది దీనికి సంబంధించి సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినది దీనిపై పాయం రాజారావు పైన కేసు నమోదు చేసినట్లు సీ ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## వధువును ఆశీర్వదించిన దుర్గాప్రసాద్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో కొమ్మిని రామారావు కుమార్తె నాగవేణి కళ్యాణం సందర్భంగా ప్రధాన మహోత్సవమునకు హాజరై వధువును ఆశీర్వదించిన ఖమ్మం సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మడపల్లి భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నక శ్రీనివాసరావు,చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కె అబ్దుల్ మజీద్,టిడిపి సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు,చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి. శ్రీనివాసరావు,హై కోర్ట్ సీనియర్ లాయర్ చింతకాని అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణ సృష్టికర్త కిలారు చిన్న బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి నాగేశ్వరరావు,చింతకాని మాజీ సర్పంచ్ బండి సదేశ్వర రావు,చింతకాని మాజీ సర్పంచ్ బండి సుభద్ర,తోమ బిక్షం,పెద్దగమల వెంకటనారాయణ, ఎస్ కే దస్తగిరి యూత్ అధ్యక్షులు కోలా శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నరసింహారావు, కోదవ కంటి సైదులు, కోదవకంటి రాంబాబు, పగిడిపల్లి శంకర్, తదితరులు నిండు మనసుతో వధువును ఆశీర్వదించడం జరిగినది.

## కొండగట్టు ఆంజనేయస్వామికి భద్రాద్రి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 10,**కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న భద్రాద్రి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి దేవస్థానం తరపున ఈవో కే. దామోదర్ రావు , స్థానాచార్యులు కేఈ స్థల శాయి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీస్సులు పొందారు.

భక్తుల సంక్షేమం, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణ లో దేవస్థానం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గాలి దుమారాలకు కూలిన పెద్దమ్మ తల్లి ఆలయ రావిచెట్టు-- భక్తుల్లో ఆవేదన



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 10,**పాల్వంచ మండలం, కేపీ జగన్నాథపురంలో ప్రసిద్ధి చెందిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని దశాబ్దాల చరిత్ర కలిగిన రావిచెట్టు శనివారం రాత్రి వీచిన భారీ గాలిదుమారాలకు నేలకూలిపోయింది. భక్తులు ఎంతో విశ్వాసంతో ఊయలలు కట్టి పూజలు నిర్వహించే ఈ పవిత్ర చెట్టు కూలిపోవడం స్థానికులను కలచివేసింది. ఎన్నో ఏళ్లుగా ఆలయానికి ఆధ్యాత్మిక గుర్తుగా నిలిచిన రావిచెట్టు కూలిపోవడంతో భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

## టి యు జేపీసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం .










**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సభ్యుల టీయుజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి సమక్షంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల యాదగిరి ఆధ్వర్యంలో,సమీక్ష సమావేశం నిర్వహించినారు. మీడియా ద్వారా నాయకులు ఉద్యమకారులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఉద్యమకారులకు నెలకు 25 వేల పెన్షన్, 250 గజాల ప్లాటు,హెల్త్ కార్డు,ఐడి ప్రూఫ్, ఉద్యమకారుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులనుగత పాలకులు పట్టించుకోలేదని,ఇకనైనా రేవంత్ రెడ్డి పాలనలో ఉద్యమకారులను గుర్తించి ఆలస్యం చేయకుండా కాలయాపన చేయకుండా తక్షణమే మాకు న్యాయమైన డీమాండ్లను నెరవేర్చాలని మీడియా ద్వారా కోరుతూ మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో.

రాష్ట్ర కార్యదర్శి పల్లపు యాదగిరి ఆర్గనైజర్ కార్యదర్శి వనగంటి రమేష్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి గంధమల్ల శ్రీనివాస్, పబ్బు లక్ష్మయ్య గందమల్ల గోపాల్,గంగదారి సత్తయ్య, సత్యనారాయణ కార్యదర్శి చంద్రమౌళి రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి రాష్ట్ర కళాకారుల అధ్యక్షులు సుగుణమ్మ వినోద కళమ్మ రాష్ట్ర కళాకారుల నాయకులు చంద్రకళ కూనూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెర్పుల జెసితకు బహుమతి బహుకరణ




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో... నిర్వహించిన

వి బి ఎస్. వేకేషన్ బైబిల్ స్కూల్ తరగతిలో... కంఠత వాక్యాల్లో మొదటి స్థానంలో చెప్పగా వారు అభినందించి బహుమతులు అందజేస్తున్న పాస్టర్ యేసుదాసు, బ్రదర్ బండ్ల సాల్మన్ రాజు , టీచర్ మంచాల వెన్నెల.

## నేరేడు గ్రామంలో హైస్కూల్లో తల సేమియా బాధితులు కోసం సికేల్ సెల్ సొసైటీ వారిసహకారంతో రక్తదాన శిబిరం.







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క శ్రీమతి నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగానే నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పుట్టిన రోజును పురస్కరించుకొని నేరడ గ్రామ హైస్కూల్ లో తలసేమియా బాధితుల కోసం సికెల్ సెల్ సొసైటీ వారి సహకారం తో రక్త దాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ తలసేమియా బాధితులలో బరోసా నింపాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్నారు

ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు తలసేమియా ఉన్న వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని సామాన్య మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి బరోసా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోపాలరావు,నేరడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కోట బాలయేసు గ్రామ నాయకులు చెవుల తిరుపతి రావు ,లింగబాబు, గోనుగుంట్ల వెంకన్న .గోగుల ఆది, మట్టా రవి వనం పుల్లారావు,కోట ప్రసాద్ పెరిక ప్రవీణ్, బత్తుల రాధ ,గోగుల వెంకట్రావు వెంకన్న, పెరిక ప్రవీణ్, కోట బిచ్చాలు,చిర్రా వెంకట్ ఆమడల వెంకటేష్,ూని సుబానీ సొసైటీ డాక్టర్ మరియు స్టాప్ సుమారు 23 మంది కి పైగా రక్తదానం చేసిన యువకులు పాల్గొన్నారు

## వధువు వరుణ్ణి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**మే 10 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్లో బేగంపేట్ గ్రామానికి చెందిన మనక సుదర్శనం, కుమారుని వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య యాదవ్, చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ , ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కోండి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, రాయపోల్ మండలాధ్యక్షుడు సుధాకర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు మండల ప్రజలందరూ సహకరించాలి.

**మండలతాసిల్దార్ ఠ బాబ్జి ప్రసాద్ మరియు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాసరావు.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జనగణన--2027లో భాగంగా మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమం మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు రెండవ విడతలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమం ఫిబ్రవరి--2027లో చేపట్టబడును. చింతకాని మండలంలో 80 మంది ఎన్యూమరేటర్లు, 14 మంది సూపర్వైజర్లు కలిపి మొత్తం 94 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. జనగణన కార్యక్రమం విజయవంతం కావడానికి మండల ప్రజలందరూ సహకరించాలని సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ శ్రీ జీ.బాబ్జి ప్రసాద్ , అడిషనల్ ఛార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీ జ౩. శ్రీనివాస రావు కోరనైనది.

మోసగాళ్లు, నకిలీ సిబ్బంది పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జనగణన పేరుతో కొంతమంది నకిలీ ఐడీ కార్డులు ఉపయోగిస్తూ ఇంటింటికి తిరుగుతూ వ్యక్తిగత వివరాలు సేకరించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం అందుతోందన్నారు. అధికారిక జనగణన సిబ్బంది ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉంటారని, వాటిపై ఉన్నూ= కోడ్‌ను స్కాన్ చేసి వారి వివరాలను ధృవీకరించుకోవచ్చని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన పక్షంలో వెంటనే స్థానిక పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించగలరు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకానిమండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బైరు వెంకట బాబు- సైదమ్మ గార్ల కనిష్ట కుమారుడు తిరుపతిరావు - సమీరా వివాహ వేడుకకు తిరుమలాపురం బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చాపల మడుగు నరేష్, ఐతం కిషోర్, ఐతం గోపి,నరాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన బస్సు సర్వీస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు



**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క .. ఆదేశాలతో...మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చొరవతో.. చింతకాని మండల ముదిగొండ ప్రజలు బస్ సౌకర్యంతో లేక ఇబ్బందిలో పడుతున్న తరుణంలో.. అంబటి వెంకటేశ్వరరావు మల్లు భట్టి విక్రమార్క కి తెలియజేయడంతో...వారు సానుకూలంగా స్పందించి రేపు అనగా 11-05-2026 అనగా సోమవారం నుంచి ఈ గ్రామాల మీదిగా బస్ సౌకర్యం కల్పించారు. ఖమ్మం నుంచి వయ నాగులవంచ మీదిగా రైల్వే కాలనీ, రాంపురం మీదుగా వయా బోనకల్ చేరుకోనున్నది.

మరియు ఖమ్మం, వయా పందిళ్ళపల్లి, కొత్త రోడ్డు మీదుగా మత్కేపల్లి గంధసిరి, మీదిగా ఖమ్మం చేరుకోనున్నది. ఈ పరిసర ప్రాంతాలు ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కొమ్మిని రామారావు ప్రథమ పత్రిక. రేణుక ఆ లక్క నాగేశ్వరరావు కళ్యాణ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన

ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు టిడిపి సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు తూము బిక్షం పెద్ద గౌండ్ల వెంకటనారాయణ మేకనబోయిన బాబు ఎస్కే దస్తగిరి కోలా శ్రీనివాసరావు గ్రామ పెద్దలు అందరూ నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించడం జరిగినది



## ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో...



వి బి ఎస్.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తల్లాడ పట్టణ కేంద్రాల్లోని నారాయణపురం లో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం వారు వేసవి సెలవుల సందర్భంగా మూడు రోజులపాటు చిన్నపిల్లల కోసం వెకేషన్ బైబిల్ స్కూల్ (వీబీస్ ) తరగతులు నిర్వహించారు. పట్నంలోని చిన్నపిల్లలందరికీ చక్కటి నాటికలు, పాటలు, కథల ద్వారా ఆధ్యాత్మిక జీవితం గడపడానికి అవసరమైన ప్రేమ, నీతిని, బోధించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చినపిల్లలందరికీ రుచికరమైన విందు మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. పాస్టర్ యేసుదాసు, బ్రదర్ బండ్ల సాల్మన్ రాజు , టీచర్స్ మంచాల వెన్నెల, శిరీష, శ్రీవాణి, ఆశ. సంఘస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు స్థలం దాత శ్రీ చల్లా కోటయ్యను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో ది 9 5 2026 నా గులవంచ గ్రామంలో శ్రీ చల్లా కోటయ్య భూమి నందు శ్రీ సత్యసాయి విద్యా నికేతన్ పాఠశాల మరియు ప్రకృతి వైద్యశాలకు శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం జరిగినది నాగులవంచ గ్రామ వాస్తవ్యులైన శ్రీ చల్లా కోటయ్య సత్యసాయి సేవా సంస్థ వారి పాఠశాల నిర్మాణానికి తన సొంత ఐదు ఎకరాల పట్టా భూమిని ఉచితంగా దానం చేశారు ఈ సందర్భంగా

చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం మరియు నాగులవంచ ఆర్యవైశ్య సంఘం వారు శ్రీ చల్లా కోటయ్య ని ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎనిశెట్టి రాజేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఆర్యవైశ్య పెద్దలు పెనిశెట్టి వెంకట రాజ కృష్ణారావు వెచ్చామంగపతిరావు దేవిశెట్టి వినోబా తేలు కుంట కృష్ణమూర్తి తేలుకుంట్ల జనార్ధన్



చల్ల పురుషోత్తం వెచ్చ పార్థసారథి తదితర ఆర్యవైశ్య పెద్దలు శాలువతో సత్కరించినారు

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి....ఫతేపురంలో విషాదం

**తొర్రూరు ఎస్సై గొళ్ళముడి ఉపేందర్**

**సి కే న్యూస్** నివాస గృహాన్ని శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ అక్కడికక్కడే మరణించిన ఘటన మండల పరిధిలోని ఫతేపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పత్తేపురం నిగ్రామానికి చెందిన ఆవుల యాకంత (53) అనే మహిళ, భర్త ఐలయ్య మరణించడంతో ఒంటరిగా ఉంటూ కిరాణం షాపు నడుపుకుంటూ జీవిస్తోంది. శనివారం (మే 9) సాయంత్రం 5:30 గంటల సమయంలో ఆమె తన ఇంటిని శుభ్రం చేస్తోంది. ఈ క్రమంలో నీటి సంపు వద్ద ఉన్న విద్యుత్ పైపును ఆమె కుడి చేయి ప్రమాదవశాత్తు తాకడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురైంది. తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆమె మేనల్లుడు కొండ సతీష్ గమనించి,

వెంటనే హైదరాబాద్‌లో ఉంటున్న ఆమె సోదరుడు ఆవుల వెంకన్న యాదవ్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంకన్న గ్రామానికి చేరుకుని తన సోదరి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.

మృతురాలి సోదరుడు వెంకన్న యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొర్రూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన సోదరి మరణంపై ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవని, ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి అప్పగించాలని పోలీసులను కోరారని తొర్రూరు ఎస్సై గొళ్ళముడి ఉపేందర్ తెలిపారు.

# డీఎంకేకు కాంగ్రెస్ వెన్నుపోటు: మోడీ సంచలన వ్యాఖ్యలు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆ పార్టీకి స్వార్థపూరిత రాజకీయాలు మరోసారి బయట పడ్డాయని వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాలుగా ఉన్న డీఎంకేతో బంధాన్ని ఒక్కసారిగా తెగతెంపులు చేసుకుందని ప్రధాని విమర్శించారు. అధికార కాంక్ష తప్ప.. నీతి, నిజాయితీ, స్నేహం విలువ, మిత్రుల పట్ల ప్రేమ వంటివి ఆ పార్టీకి ఎప్పటికీ తెలియవని దుయ్యబట్టారు. దశబ్దాలుగా ఉన్న స్నేహాన్ని ఒక్కరాత్రితో తెగతెంపులుచేసుకుని.. అధికారం కోసం అర్రులు చాచిందని వ్యాఖ్యానించారు. తాజాగా తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఐదు స్థానాలు కాంగ్రెస్‌కు దక్కాయంటే దాని వెనుక డీఎంకే శ్రేణుల కృషి.. ఆ పార్టీ నాయకుల ప్రోత్సాహం ఎంతో ఉన్నాయని ప్రధాని గుర్తు చేశారు. కానీ, ఇవన్నీ కల్లలు చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ డీఎంకేతో పొత్తును తెంచుకుని.. అన్యాయం చేసిందన్నారు. ఇలాంటి పార్టీలను ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని కీలక సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో పర్యటించిన ప్రధాని మోడీ.. ఇక్కడ జరిగిన బీజేపీ అభినందన సభలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో విజయం దక్కించుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీని ఇక్కడి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడిన మోడీ.. కాంగ్రెస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. ఇలాంటి పార్టీకి ప్రజలు మరింత గట్టిగా బుద్ధి చెప్పాలని సూచించారు. మిత్రపక్షాలనే మోసం చేసే పార్టీ ప్రజలకు ఏం మేలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు.

కాగా.. తమిళనాడు ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో విజయం దక్కించుకుంది. కానీ, మెజారిటీ సరిపోక పోవ దంతో.. కాంగ్రెస్ పార్టీ టీవీకేకు మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలోనే తన మిత్రపక్షం డీఎంకేతో పొత్తును తెంచుకుంది. దీనిపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా తగ్గుముఖం పట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభను ఏదో ఒక విధంగా నిలబెట్టుకునే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ టీవీకేతోచేతులు కలిపి.. అధికారంలోకి వచ్చింది. మంత్రి పదవులను కూడా దక్కించుకుంది.

# టీపాయ్ మోసిన సీఎం విజయ్.. “CM అంటే కామన్‌మ్యాన్” అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు




తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక నూతన శకం ఆరంభమైంది. వెండితెరపై ‘దళపతి’గా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న జోసెఫ్ విజయ్.. ఇప్పుడు నిజ జీవితంలోనూ రాష్ట్ర సారథిగా బాధ్యతలు స్వీకరించి సరికొత్త చరిత్రను లిఖించారు. తమిళ వెట్రి కళగం (టీవీకే) అధినేతగా ఎన్నికల బరిలోకి దిగి ప్రభంజనం సృష్టించిన విజయ్.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో తమిళనాడు వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది.

**ముఖ్యమంత్రిగా బాధ్యతల స్వీకారం**

చెన్నైలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదికపై గవర్నర్ సమక్షంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుక ముగిసిన వెంటనే ఆయన నేరుగా తమిళనాడు సెక్రటేరియట్‌కు చేరుకున్నారు. సచివాలయం వద్ద చీఫ్ సెక్రటరీ సాయికుమార్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన విజయ్.. తన కార్యాలయానికి చేరుకుని ముఖ్యమంత్రి కుర్చీలో ఆసీనులయ్యారు. సినిమాల్లో అన్యాయంపై పోరాడే నాయకుడిగా చూసిన తమ అభిమాన హీరో ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే స్థానంలో కూర్చోవడం చూసి అభిమానులు భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మిఠాయిలు పంచుతూ బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

**సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ‘సీఎం సెల్ఫీ’**

ఈ చారిత్రాత్మక ఘట్టంలో విజయ్ తీసుకున్న కొన్ని వ్యక్తిగత దృశ్యాలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రమాణ స్వీకార వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి విజయ్ తీసుకున్న సెల్ఫీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అనంతరం స్టేడియానికి భారీగా తరలివచ్చిన తన అభిమానులను బ్యాక్‌గ్రౌండ్‌లో చూపిస్తూ ఆయన ఒక ప్రత్యేక సెల్ఫీ వీడియోను రికార్డు చేశారు. “ఇది జీవితాంతం గుర్తుండిపోయే తీపి జ్ఞాపకం. మా సీఎం ఎప్పుడూ మా మనిషే” అంటూ అభిమానులు ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ చేస్తున్నారు. అత్యున్నత పదవిలో ఉన్నప్పటికీ ప్రోటోకాల్ కంటే సామాన్య ప్రజలతో అనుబంధానికే ఆయన ప్రాముఖ్యత ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది.

**మాయ చేయని వినయం.. వైరల్ అవుతున్న వీడియో**

ప్రమాణ స్వీకార కార్యక్రమం మధ్యలో జరిగిన ఒక చిన్న సంఘటన విజయ్ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పింది. వేదికపై ఉన్న టీపాయ్‌ను సిబ్బంది పక్కకు జరుపుతుండగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న విజయ్ ఏమాత్రం సంకోచించకుండా స్వయంగా చేయందించారు. సాధారణంగా ముఖ్యమంత్రులు ఇలాంటి పనులు చేయరని.. కానీ విజయ్ తనలోని సామాన్యుడిని చాటుకున్నారని జనం ప్రశంసిస్తున్నారు.

**వైరల్ అవుతున్న కామెంట్స్**

“రియల్ కామన్ మ్యాన్ సీఎం” అని అధికార గర్వం లేని నాయకుడని ఫ్యాన్స్ కొనియాడుతున్నారు. “సీఎం అంటే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదు.. కామన్ మ్యాన్” అంటూ నెటిజన్లు కొత్త నిర్వచనాలు ఇస్తున్నారు. ఎదిగే కొద్దీ ఒదగడం అంటే ఇదేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తమిళనాడు రాజకీయాల్లో ఇది ఒక భారీ మార్పుకు సంకేతం. ఎందరో సినీ దిగ్గజాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఈ గడ్డపై విజయ్ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమయ్యారు.

# ట్రంప్ వాడినంత మాత్రాన అందరూ వాడాలా..? ట్రూత్ కు భారీ నష్టాలు కారణం ఇదే..

ప్రపంచ రాజకీయాల్లో డోనాల్డ్ ట్రంప్ శైలే వేరు. అందరూ ఒక దారిలో వెళ్తుంటే, ఆయన మాత్రం తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని సృష్టించుకోవాలని చూస్తుంటారు. ఈ క్రమంలోనే ‘ఊరందరిదీ ఒక దారి అయితే.. ఉల్లెంకి పిట్టది మరో దారి’ అన్న సామెత ట్రంప్ విషయంలో అక్షరాలా నిజం అవుతోంది. సోషల్ మీడియా వేదికగా ఒకప్పుడు తన మాటలతో ప్రపంచాన్ని శాసించిన ఈ నేత, తనకంటూ ఒక సొంత వేదిక ఉండాలని భావించారు. కానీ, రాజకీయాల్లో సాధ్యమైన విజయాలు వ్యాపారంలో, ముఖ్యంగా డిజిటల్ సామ్రాజ్యంలో ఎప్పుడూ సులభం కావని ట్రంప్ అనుభవం చెబుతోంది. అగ్రరాజ్యానికి అధినేతగా ఉన్నప్పటికీ, తన సొంత సోషల్ మీడియా నెట్‌వర్క్‌ను లాభాల బాట పట్టించలేక ఆయన సతమతమవుతున్నారు.



**ట్రూత్ సోషల్: రాజకీయ వేదిక.. ఆర్థిక సవాల్**

2021 జనవరి 6న అమెరికా క్యాపిటల్ భవనంపై జరిగిన అల్లర్ల తర్వాత నాటి ట్విట్టర్ (నేటి ఎ) ట్రంప్‌పై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దానికి ప్రత్యామ్నాయంగా, తన గళాన్ని వినిపించేందుకు ట్రంప్ ‘ట్రూత్ సోషల్’ నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. తన మద్దతుదారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఈ వేదిక రాజకీయంగా విజయవంతమైనప్పటికీ, ఆర్థికంగా మాత్రం పాతాళానికి పడిపోతోంది. ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ (టీఎంటీజీ) పేరిట నడుస్తున్న ఈ సంస్థ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎక్స్ (X), ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి దిగ్గజాలకు పోటీ ఇవ్వలేకపోయింది. ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవడంతో, కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన యాప్‌గా ఇది మిగిలిపోయింది.

**కళ్లు చెదిరే నష్టాలు.. కుప్పకూలుతున్న ఆర్థిక స్థితి**

2026 మొదటి త్రైమాసికానికి (Q1) సంబంధించి కంపెనీ విడుదల చేసిన ఆర్థిక ఫలితాలు పెట్టుబడిదారులను షాక్‌కు గురిచేశాయి. ఈ మూడు నెలల కాలంలోనే కంపెనీ ఏకంగా 405.9 మిలియన్ డాలర్ల (సుమారు ?3,400 కోట్లు) నికర నష్టాన్ని మూటగట్టుకుంది. ప్రకటనల ఆదాయం లేకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల కంపెనీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఒకవైపు ట్రంప్ తన ప్రతి పోస్ట్‌ను ‘ట్రూత్’లోనే పెడుతున్నప్పటికీ, అది సంస్థకు లాభాలను తీసుకురాలేకపోతోంది.

**సీఈఓ రాజీనామా.. పెట్టుబడిదారుల్లో ఆందోళన**

కంపెనీ ఆర్థిక సంక్షోభంలో ఉన్న తరుణంలో కీలక నాయకత్వం నిష్క్రమించడం మరింత చర్చనీయాంశమైంది. కంపెనీ సీఈఓగా ఉన్న మాజీ రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు డెవిన్ న్యూన్స్ ఈ ఏడాది ఏప్రిల్ 22న తన పదవికి రాజీనామా చేశారు. సంస్థను గాడిలో పెట్టేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం, అంతర్గత విభేదాలు పెరగడంతో ఆయన వైదొలిగినట్లు తెలుస్తోంది. కీలక వ్యక్తి రాజీనామా చేయడంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం సడలింది,

**ఇతర వేదికలకు దూరం.. ఒంటరి పోరాటం**

ఎక్స్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు ట్రంప్‌పై నిషేధాన్ని ఎత్తివేసినా, ఆయన మాత్రం వాటిని వాడటానికి ఇష్టపడడం లేదు. తన ‘ట్రూత్ సోషల్’ను బలోపేతం చేయాలనే పట్టుదలతో ఇతర వేదికలకు దూరంగా ఉంటున్నారు. అయితే, ప్రపంచ ప్రజలు ఎక్కువగా ఎక్స్, ఫేస్‌బుక్ వంటి సార్వత్రిక వేదికలకే అలవాటు పడడంతో, ట్రంప్ నెట్‌వర్క్ ఒక ‘ఎకో ఛాంబర్’ (పరిమిత వర్గం చర్చించుకునే వేదిక) గా మారిపోయింది. భారీ ఎత్తున యూజర్లను ఆకర్షించడంలో విఫలం కావడం వల్లే కంపెనీ ఇన్ని ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది.

**భవిష్యత్తుపై నీలినీడలు**

రాజకీయంగా ఎంతటి బలమైన నేతకైనా, టెక్నాలజీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం అంత సులభం కాదని ఈ ఉదంతం నిరూపిస్తోంది.

2026 చివరి నాటికి కంపెనీ పరిస్థితి మెరుగుపడకపోతే, ట్రూత్ సోషల్ మనుగడ కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆకర్షణీయమైన ఫీచర్లు, ప్రకటనల ఆదాయం లేనిదే ఏ సోషల్ మీడియా కంపెనీ కూడా కాలపరీక్షకు నిలవలేదు. మొత్తానికి, ట్రంప్ తన ‘ట్రూత్’ (నిజాన్ని) ప్రపంచానికి చాటిచెప్పాలని చూస్తున్నా, ఆర్థిక వాస్తవాలు మాత్రం ఆయనకు వ్యతిరేకంగానే కనిపిస్తున్నాయి. రాబోయే త్రైమాసికాల్లో ఆయన ఈ డిజిటల్ సంక్షోభం నుంచి ఎలా బయటపడతారో చూడాలి.

# త్రిషకు షాక్ ఇచ్చిన తమిళనాడు సీఎం విజయ్




తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ఆరంభమైంది. దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ద్రావిడ దిగ్గజాల ఆధిపత్యానికి గండి కొడుతూ ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) అధినేత సి. జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. అయితే ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా సినీ నటి త్రిష కృష్ణన్ చుట్టూ జరుగుతున్న రాజకీయ ప్రచారానికి చెక్ పెడుతూ “ప్రభుత్వంలో నేనే ఏకైక పవర్ సెంటర్” అని విజయ్ ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది.

**అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం**

చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన ఈ చారిత్రాత్మక వేడుకలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. విజయ్‌తో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలువురు జాతీయ, ప్రాంతీయ నేతలు హాజరై విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. స్టేడియం వెలుపల వేలాది మంది అభిమానుల కోలాహలంతో చెన్నై నగరం సందడిగా మారింది.

**త్రిషకు షాక్.. విజయ్ క్లారిటీ!**

ఈ వేడుకలో అందరి దృష్టిని ఆకర్షించిన మరో అంశం.. ప్రముఖ నటి త్రిష కృష్ణన్, ఆమె తల్లికి కేటాయించిన ప్రత్యేక సీట్లు. విజయ్ కుటుంబ సభ్యుల సరసన త్రిష కూర్చోవడంతో రాబోయే రోజుల్లో ఆమె ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తారని లేదా పార్టీలో ఆమె ప్రాధాన్యత పెరుగుతుందనే ప్రచారం జోరందుకుంది. అయితే ముఖ్యమంత్రి విజయ్ తన ప్రసంగంలో ఈ ఊహాగానాలకు బ్రేక్ వేశారు. “మిత్రులైనా, శత్రువులైనా అందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది. ఈ ప్రభుత్వంలో టీవీకే పార్టీలో ఒకే అధికార కేంద్రం ఉంటుంది. రెండో పవర్ సెంటర్‌కు ఇక్కడ తావు లేదు” అని విజయ్ కుండబద్దలు కొట్టారు. విజయ్ చేసిన ఈ ‘పవర్ సెంటర్’ వ్యాఖ్యలు నేరుగా త్రిషను ఉద్దేశించి చేసినవి కాకపోయినా ఆమె రాజకీయ ప్రవేశంపై జరుగుతున్న చర్చలకు మాత్రం ఇది గట్టి కౌంటర్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. బంధుప్రీతికి, బయటి వ్యక్తుల జోక్యానికి తన పాలనలో ఆస్కారం ఉండదని ఆయన స్పష్టం చేశారు.

**ఆరు దశాబ్దాల ఆధిపత్యానికి ముగింపు**

తమిళనాడులో దాదాపు 60 ఏళ్లుగా డీఎంకే , ఏఐఏడీఎంకే మధ్యే అధికారం మారుతూ వచ్చింది. ఈ రెండు పార్టీల కోటను బద్దలు కొడుతూ విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి రావడం ఒక అద్భుతమని రాజకీయ పండితులు అభివర్ణిస్తున్నారు. 234 స్థానాలున్న అసెంబ్లీలో 120 మంది ఎమ్మెల్యేల మద్దతుతో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వీరికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ వంటి పార్టీలు మద్దతు ప్రకటించడంతో విజయ్ బలం పెరిగింది.

**మే 13న విశ్వాస పరీక్ష**

ప్రమాణస్వీకారం ముగిసిన వెంటనే ప్రభుత్వం తన మెజార్టీని నిరూపించుకోవాలని గవర్నర్ సూచించారు. దీని ప్రకారం మే 13వ తేదీలోపు అసెంబ్లీలో విజయ్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కోనుంది. మెజార్టీ మార్కును సునాయాసంగా దాటుతామని టీవీకే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. మొత్తానికి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తొలిరోజే తనదైన శైలిలో పాలనా ముద్ర వేయడానికి విజయ్ సిద్ధమయ్యారు. “ఒకే పవర్ సెంటర్” అనే నినాదంతో త్రిషతోపాటు ఆయన తన మంత్రులకు, కార్యకర్తలకు.. సన్నిహితులకు బలమైన హెచ్చరిక పంపినట్లయింది.

# పుట్టపర్తికి డీఆర్డీవో భారీ ప్రాజెక్ట్.. రక్షణ రంగంలో ఏపీ నయా రికార్డ్!



ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడి విధానాలతో కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. గత 23 నెలల్లో లక్షల కోట్ల పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలతో దూసుకుపోతున్న ప్రభుత్వం తాజాగా రాయలసీమలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్డీవో ఆధ్వర్యంలో యుద్ధ విమానాల ప్రాజెక్టు ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందుకోసం దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా స్థానికులకు భారీగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెబుతున్నారు.

సత్యసాయి జిల్లా పుట్టపర్తి సమీపంలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు దేశ రక్షణ రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కించనుందని విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమి, మౌలిక వసతులను సమకూర్చుతోంది. మే 15న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా పుట్టపర్తి ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ కు భూమి పూజ చేయనున్నారు. విమానాశ్రయం రన్ నిమిత్తం 150 ఎకరాల భూమి, అదనంగా టౌన్ షిప్, శాటిలైట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి 200 ఎకరాలు, ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీకి కేటాయించనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో పుట్టపర్తి ఆధునిక యుద్ధవిమానాల అభివృద్ధికి ముఖ్య కేంద్రంగా మారనుందని చెబుతున్నారు. కేంద్ర రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సమన్వయంతో ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పుట్టపర్తి ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ లో ఐదవ తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టుతోపాటు అనుబంధంగా వచ్చే పరిశ్రమల ద్వారా సుమారు లక్ష కోట్ల పెట్టుబడులు సమకూరుతాయని భావిస్తున్నారు.

కాగా, పుట్టపర్తి డీఆర్డీవో సెంటర్ లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన సుమారు 140 అధునాతన మధ్యస్త విమానాలను తయారు చేయనున్నట్లు రక్షణశాఖ వర్గాలు చెబుతున్నాయి. డీఆర్డీవో పర్యవేక్షణలో యుద్ధ విమానాల తయారీకి అవసరమైన వ్యవస్థల రూపకల్పన, విమానాల తుది కూర్పు నేలపైన నిర్వహించే పరీక్షల కార్యకలాపాలు పుట్టపర్తి కేంద్రంలో జరుగుతాయి. మరోవైపు డీఆర్డీవో నిర్మించనున్న ఈ కేంద్రంలో ప్రైవేటు భాగస్వామ్యం ఉంటుందని చెబుతున్నారు. ఎఎంసీఏ అభివృద్ధి తయారీ ప్రక్రియలో ‘టాటా అడ్వాన్సడ్ సిస్టమ్స్, ఎల్ అండ్ టీ భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు సహకరించనున్నాయని చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా మరిన్ని సంస్థలు పరిశ్రమలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇందుకోసం ప్రభుత్వం మరో 400 ఎకరాల భూమిని రెడీగా ఉంచిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## జోసెఫ్ విజయ్.. తమిళనాడు ముఖ్యమంత్రి కావడం వెనక?

తమిళనాడులో ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. దళపతిగా చిత్రపరిశ్రమలో అందరి ప్రశంసలు, అభిమానాన్ని చూరగొన్న విజయ్ 2021లో టీవీకే పార్టీని స్థాపించారు. ఖచ్చితంగా తమిళనాట రాజకీయ శూన్యత ఉందని గుర్తించిన విజయ్ పార్టీ పెట్టడానికి వెనకాడలేదు. ధైర్యంగా ముందుకు అడుగులు వేశారు. విజయ్ పార్టీ పెడతారని చాలా కాలంగా ప్రచారం జరుగుతున్నా ఆయన అధికారిక ప్రకటన మాత్రం 2021లోనే చేయడం విశేషం. సామాన్య, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన విజయ్ ఎదిగి చిత్ర పరిశ్రమలో అంచెలంచెలుగా తనకంటూ లక్షలాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు.

**ముఖ్యమంత్రి కావడానికి...**

పార్టీ పెట్టిన రెండేళ్లకే తమిళనాడులో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. ఐదు పార్టీల సహకారంతో అందలం ఎక్కారు. అయితే తమిళనాడులో ఎన్నికల ఫలితాలు వెలువడింది ఈ నెల 4వ తేదీ. అయితే విజయ్ ను ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా గవర్నర్ వద్దకు మూడు సార్లు వెళ్లినా అతి పెద్ద పార్టీ అయిన టీవీకేకు ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించలేదు. దీంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గెలిచానన్న సంతోషం విజయ్ లో గత ఐదు రోజుల నుంచి కనిపించలేదు. చివరకు బద్ధ శత్రువులైన డీఎంకే, అన్నాడీఎంకేలు కూడా ఒక్కటయి విజయ్ ను ముఖ్యమంత్రి పదవిదక్కకుండా చేయాలని ప్లాన్ జరిగినట్లు ప్రచారం జరిగింది.

**అన్నింటినీ సంయమనంతో...**

కానీ అన్నింటినీ సంయమనంతో ఎదుర్కొన్నారు. తన ఎన్నికల ప్రచార సమయంలో మాదిరిగానే, తాను ఈ ఐదు రోజుల నుంచి కూడా చాలా శాంతంగా విజయ్ కనిపించారు. ద్రవిడ పార్టీల నుంచి ఎన్నో అవరోధాలను ఎదుర్కొన్న విజయ్ ధైర్యాన్ని మాత్రం కోల్పోలేదు. ముఖ్యమంత్రి పదవి చేపట్టే వరకూ ఆయన చాలా ఓపిక పట్టారు. ఇక తమిళనాడులో విజయ్ శకం ప్రారంభమయింది. మొన్నటి వరకూ ఒక హీరోగా, నిన్నటి వరకూ అభిమానులకు దళపతిగా.. నేడు సామాన్య ప్రజలకు ముఖ్యమంత్రిగా ఇప్పుడు విజయ్ తన కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించనున్నారు. విజయ్ తన ప్రసంగంలోనూ స్పష్టంగా చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తానని అన్నారు. అబద్ధాలు చెప్పనని తెలిపారు. తనకు మోసం చేయడం తెలియదని చెప్పడంతో పాటు తనకు శత్రువులు ఎవరూ లేరని చెప్పి అందరినీ మెప్పించే ప్రయత్నం చేశారు. మొత్తం మీద తమిళనాడులో నేటి నుంచి విజయ్ శకం ప్రారంభమయింది.

# గర్భాశయ క్యాన్సర్‌కు మహిళలు బలి కావాల్సిందేనా?

భారతదేశంలో మహిళల ప్రాణాలను హరిస్తున్న వ్యాధుల్లో ఇది రెండో స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు దీని బారిన పడుతున్నారు. అయితే ఈ వ్యాధిలో ఉన్న ఒకే ఒక్క ఊరట కలిగించే విషయం ఏంటంటే.. దీనిని మనం ముందే గుర్తించి 100 శాతం నివారించవచ్చు. దురదృష్టవశాత్తూ మన దేశంలో అవగాహన లేకపోవడం, పరీక్షలు చేయించుకోవడానికి మొహమాటపడటం వల్ల చాలా మంది మహిళలు చివరి దశలో ఆసుపత్రికి వస్తున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. అసలు ఈ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఎందుకు వస్తుంది? మన శరీరంలో జరిగే ఎలాంటి మార్పులు ప్రమాదానికి సంకేతాలు? గర్భాశయ ముఖద్వారం లేదా సెర్విక్స్ అనేది గర్భాశయానికి, యోనికి మధ్య ఉండే ఒక కండరాల ద్వారం. ఇది మన శరీరంలో ఒక మల్టీ టాస్కర్ లాగా పనిచేస్తుంది. బయటి ఇన్ఫెక్షన్లు గర్భాశయంలోకి వెళ్లకుండా రక్షణ కవచంలా అడ్డుకుంటుంది. పీరియడ్స్ సమయంలో రక్తం బయటకు వెళ్లేలా చూస్తుంది. అంతేకాకుండా, శిశువు జనన సమయంలో ఇది వ్యాకోచించి ప్రసవం సులభంగా జరిగేలా చేస్తుంది. ఇంతటి కీలకమైన సెర్విక్స్ ఆరోగ్యంగా ఉంటేనే మహిళల పునరుత్పత్తి వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది.



పొంచి ఉన్న ముప్పు..గర్భాశయానికి వచ్చే సమస్యలు కేవలం క్యాన్సర్ మాత్రమే కాదు, సాధారణ వాపు నుంచి రకరకాల ఇబ్బందులు కలగవచ్చు. క్యాన్సర్ రావడానికి ముందు కణాలలో జరిగే మార్పు గర్భాశయ డిస్ప్లాసియా. ఇది కంటికి కనిపించదు, కేవలం పరీక్షల ద్వారానే బయటపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణం హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (ఊఖఎ). ఈ వైరస్ చాలా కాలం పాటు శరీరంలో ఉంటే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది. గర్భాశయంలో పెరిగే చిన్న గడ్డలు. ఇవి అన్నీ క్యాన్సర్ కానప్పటికీ, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షించుకోవడం ఉత్తమం.

పాటించాల్సిన జాగ్రత్తలు.. పరిశుభ్రత: పీరియడ్స్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం. నాణ్యమైన శానిటరీ ప్యాడ్‌లు వాడాలి. వాటిని నిర్ణీత సమయానికి మారుస్తూ ఉండటం వల్ల ఇన్ఫెక్షన్లను అరికట్టవచ్చు. స్క్రీనింగ్ పరీక్షలు: 25 ఏళ్లు దాటిన ప్రతి మహిళ క్రమం తప్పకుండా పాప్ స్మెర్, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. దీనివల్ల క్యాన్సర్ రాకముందే కణాల్లో మార్పులను గుర్తించవచ్చు. టీకా వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చు. 11 ఏళ్ల నుంచి 26 ఏళ్ల లోపు ఈ టీకా తీసుకోవడం చాలా శ్రేయస్కరం. జీవనశైలి మార్పులు: ధూమపానం వంటి అలవాట్లు మానుకోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని పక్కన పెట్టి, పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. లక్షణాలను గుర్తించడం: పొత్తికడుపు నొప్పి లేదా అసాధారణ రక్తస్రావాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. మీ శరీరంలో ఈ క్రింది మార్పులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలి. యోని నుండి విపరీతమైన స్రావం కావడం, దాని రంగు లేదా వాసనలో మార్పు రావడం ప్రధాన లక్షణాలు. పీరియడ్స్ మధ్యలో లేదా శృంగారం తర్వాత రక్తస్రావం కావడం, శృంగార సమయంలో విపరీతమైన నొప్పి రావడం ప్రమాద సంకేతాలు. పొత్తికడుపు లేదా నడుము భాగంలో మొండి నొప్పి వేధిస్తున్నా అది గర్భాశయ సమస్యే కావచ్చు. గర్భాశయ క్యాన్సర్ అనేది అకస్మాత్తుగా వచ్చేది కాదు. ఇది శరీరంలో కణాల మార్పు ద్వారా నెమ్మదిగా మొదలవుతుంది. మనకు సరైన అవగాహన ఉండి, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే దీని నుంచి 100 శాతం కోలుకోవచ్చు. మీ శరీరం ఇచ్చే చిన్న చిన్న సంకేతాలను కూడా విస్మరించకండి.

# భోజనం చేసే సమయంలో చెమట పడితే డయాబెటిస్ వస్తుందా?

కొంత మందికి భోజనం చేసేటప్పుడు చెమట పడుతుంది. ముఖ్యంగా నుదిటిపై చెమట ఎక్కువగా పడుతుంది. వేడి ఆహారం తినడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని అందరూ అనుకుంటారు. కానీ మీరు చల్లగా ఏదైనా తిన్నప్పుడు లేదా తాగిన ప్రతిసారీ ఇలా జరిగితే లేదా చలికాలంలో కూడా ఇలా చెమట పడుతుంటే అది సాధారణం కాదు. కొంతమంది తినేటప్పుడు చెమట పట్టడం మీరు గమనించి ఉంటారు. కొంతమందికి తక్కువ మొత్తంలో చెమట పడుతుంటే, మరికొందరికి ఏకదాటిగా చెమట పడుతుంది. ముఖ్యంగా నుదిటిపై చెమట ఎక్కువగా పడుతుంది. వేడి ఆహారం తినడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని అందరూ అనుకుంటారు. కానీ మీరు చల్లగా ఏదైనా తిన్నప్పుడు లేదా తాగిన ప్రతిసారీ ఇలా జరిగితే లేదా చలికాలంలో కూడా ఇలా చెమట పడుతుంటే అది సాధారణం కాదు. కాబట్టి దీనికి కారణం ఏమిటి? ఇది ఏదైనా వ్యాధికి సంకేతమా? ఢిల్లీ ఎయిమ్స్‌కు చెందిన డాక్టర్ హిమాన్షు భదాని మాట్లాడుతూ.. తినేటప్పుడు చెమట పట్టే సమస్యను వైద్యపరంగా గస్టేటరీ చెమట అని పిలుస్తారు. అధిక కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు శరీరం చెమట పట్టడం ప్రారంభిస్తుంది. ఇది సాధారణంగా వెచ్చని శరీరం ఉన్నవారిలో కనిపిస్తుంది. తినేటప్పుడు చెమట పట్టడం కొందరికి సాధారణం. కానీ మరికొందరికి ఇది వివిధ వ్యాధుల లక్షణం కావచ్చు. డాక్టర్ హిమాన్షు మాట్లాడుతూ భోజనం చేసేటప్పుడు



చెమటలు పట్టడం మధుమేహం ప్రారంభ లక్షణం కావచ్చు. ఎవరికైనా డయాబెటిస్ ఉంటే అది నరాల దెబ్బతినడానికి కారణమవుతుంది. కాబట్టి ఇది భోజనం చేసేటప్పుడు చెమట పట్టడానికి దారితీస్తుంది. కానీ ఇది అన్ని సందర్భాల్లోనూ జరగదు. కొందరికి ఇది థైరాయిడ్ లేదా హార్మోన్ల మార్పుల వల్ల కూడా జరగవచ్చు. పెద్దల మాదిరిగానే పిల్లలు కూడా తినేటప్పుడు చెమట పట్టవచ్చు. పిల్లలు కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు, దానిని జీర్ణం చేసుకోవడానికి వారి శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది చెమట పట్టడానికి దారితీస్తుంది. అయితే సాధారణ ఆహారం తిన్నప్పుడు కూడా పిల్లలకు చెమటలు పడుతుంటే లేదా వేగంగా బరువు తగ్గుతుంటే, తినేటప్పుడు వారి హృదయ స్పందన రేటు పెరగకపోతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# రోజుకు ఎన్ని కప్పులు కాఫీ తాగుతున్నారు?



ఉదయం నిద్రలేచిన వెంటనే ఘుమఘుమలాడే కప్పు కాఫీ లేకుండా చాలా మందికి రోజు ప్రారంభం కాదు. కాఫీలోని కెఫిన్ తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ ఒక రోజులో ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎప్పుడు తాగాలి? అనే విషయాలు కూడా చాలా ముఖ్యం. కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. చాలా మందికి కాఫీ అంటే కేవలం పానీయం కాదు, అదొక సెంటిమెంట్. అందుకే ఉదయం నిద్రలేచిన వెంటనే ఘుమఘుమలాడే కప్పు కాఫీ లేకుండా వీరికి రోజు ప్రారంభం కాదు. కాఫీలోని కెఫిన్ తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ ఒక రోజులో ఎన్ని కప్పుల కాఫీ తాగాలి? ఎప్పుడు తాగాలి? అనే విషయాలు కూడా చాలా ముఖ్యం. కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. కాఫీలోని కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. మగతను దూరం చేస్తుంది. అలాగే కాఫీని మితంగా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపి, కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది. ఇది శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. పరిశోధన ప్రకారం బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు 2 కప్పుల కాఫీ తాగడం సురక్షితం. అయితే ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఒక కప్పు కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫిన్ ఉంటుంది. కాబట్టి ఆరోగ్యవంతమైన వ్యక్తులు ఒక రోజులో రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగవచ్చు. మీరు రోజుకు 4-5 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే, అది తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అధికంగా కాఫీ సేవిస్తే చేతులు, కాళ్ళు నిరంతరం వణుకుట లేదా చిరాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే కెఫిన్ రక్తపోటులో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దానితో పాటు, కాఫీ వల్ల కలిగే అతిపెద్ద సమస్య రాత్రి సమయానికి నిద్రపోలేకపోవడం. అలాగే కాఫీ కడుపు రుగ్మతలకు కూడా కారణమవుతుంది. ఎక్కువ కాఫీ పిత్తాన్ని పెంచుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాఫీ తాగడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కానీ సాయంత్రం 4 గంటల తర్వాత కాఫీ తాగకపోవడమే మంచిది. కాఫీలోని కెఫిన్ ప్రభావం శరీరంలో 12 గంటలకు పైగా ఉంటుంది. మీరు సాయంత్రం వేళల్లో కాఫీ తాగితే, అది రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వలన మరుసటి రోజు మొత్తం అలసిపోయినట్లు అనిపిస్తుంది.



సీరత్ కపూర్ సిల్క్ చీరలో టైమ్‌లెస్ గాంభీర్యంతో స్టన్ చేసింది

# రెడ్ బికినీలో బొమ్ డిగి డిగి బ్యూటీ హొయలు

నేటి తరంలో అత్యంత వేగంగా గుర్తింపు తెచ్చుకున్న ముంబై భామల్లో సాక్షి మాలిక్ ఒకరు. కెరీర్‌ను ఒక మోడల్‌గా ప్రారంభించి.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా అనతి కాలంలోనే విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ముఖ్యంగా బాలీవుడ్ చిత్రం -సోను కే టిటు కి స్వీటీ-లోని -బొమ్ డిగి డిగి- పాటలో కేవలం కొన్ని సెకన్ల పాటు కనిపించినా...తన అందం ఎనర్జీతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ ఒక్క పాటతో సాక్షి ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. ఢిల్లీకి చెందిన ఈ భామ వృత్తిరీత్యా ఇంజనీరింగ్ చదివినా గ్లామర్ రంగంపై ఉన్న మక్కువతో ముంబైకి చేరుకుని తన కలలను సాకారం చేసుకుంటోంది.

తాజాగా సాక్షి మాలిక్ షేర్ చేసిన రెడ్ హాలిట్ ఫోటోషూట్ నెట్టింట మంటలు రేపుతోంది. మునుపెన్నడూ లేనంత గ్లామరస్‌గా ఈ భామ ఒక ఎర్రటి డ్రెస్ లో మెరిసిపోయింది. ఈ రెడ్ హాట్ ఫ్రాకులో సాక్షి ఒలికించిన హొయలు యువత మతులు చెడగొడుతున్నాయి. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులకు టచ్‌లో ఉండే ఈ బ్యూటీ ఈ లేటెస్ట్ గ్లామర్ పిక్స్‌తో ఇంటర్నెట్‌లో మరోసారి వైరల్ అయ్యింది. సాక్షి ఫిట్‌నెస్.. స్టైలిష్ లుక్‌ను చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అయితే సాక్షి మాలిక్ నటనా కెరీర్ ఆశించిన స్థాయిలో పుంజుకోకపోవడం వెనుక కొన్ని ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా సౌత్ సినిమాల్లో మాలిక్ కు చేదు అనుభవం ఎదురైంది. టాలీవుడ్‌లో నాని నటించిన ఎ చిత్రం విడుదలైప్పుడు.. సాక్షికి తెలియకుండానే తన ఫోటోను సినిమాలో అభ్యంతరకర రీతిలో వాడటం పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై చట్టపరమైన పోరాటం చేసి గెలిచినా ఆ అనూహ్య పరిస్థితుల వల్ల సాక్షి టాలీవుడ్ ప్రాజెక్టులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. సరైన కథలు తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల కోసం వేచి చూడటం వల్ల సాక్షి సౌత్ కెరీర్ ప్రస్తుతం కొంత నెమ్మదిగా సాగుతోంది.

డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ విషయానికి వస్తే... సాక్షి మాలిక్ వెబ్ సిరీస్‌లపై కూడా దృష్టి పెడుతోంది. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ మ్యూజిక్ ఆల్బమ్స్.. యాడ్ ఫిలిమ్స్‌లో మెరిసిన ఈ భామ తదుపరి ఏవైనా భారీ వెబ్ సిరీస్‌లలో నటించబోతోందా అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం తన నటనలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుంటూ ఓటిటి వేదికలపైకి రావడానికి ఆసక్తి చూపుతోంది. గ్లామర్ ఇమేజ్ నుండి బయటకు వచ్చి నటిగా నిరూపించుకునే అవకాశం ఉన్న సిరీస్‌ల కోసం సాక్షి చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

సాక్షి మాలిక్ 2026 కెరీర్ ప్లాన్స్ గురించి అభిమానులు ఆసక్తిగా



ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. 2026లో కొన్ని కొత్త సినిమాల ఆడిషన్లలో పాల్గొంటోంది. పెద్ద బ్యానర్లలో అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కేవలం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గానే కాకుండా... వెండితెరపై ఒక పూర్తిస్థాయి నటిగా తనదైన ముద్ర వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2026లో సాక్షికి సంబంధించి కొన్ని క్రేజీ ప్రాజెక్టుల వివరాలు అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ లోపు తన గ్లామర్ ఫోటోషూట్లతో ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది ఈ బొమ్ డిగి డిగి బ్యూటీ.

# బ్యాంకాక్‌కు మకాం మార్చేసిన అవికా గోర్!

అవికాగోర్ అలియాస్ చిన్నారి పెళ్లికూతురుగా తెలుగింట ఫేమస్ అయిన అవిక సినిమాల స్పీడ్ తగ్గిన సంగతి తెలిసిందే. అవకాశాలు రాకపోవడం సహా వివాహ బంధంలోకి అడుగు పెట్టడంతో అమ్మడు కెరీర్ ని సీరియస్ గా తీసుకోలేదు. ఇటీవలే ఓ తెలుగు సినిమాలో నటించింది గానీ ఆ సినిమా అనుకున్నంతగా రాణించలేదు.ఈ నేపథ్యంలో తాజాగా ఓ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమ్మడు తన నివాసాన్ని భారతదేశం నుండి థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు మార్చేసింది. వ్యక్తిగత ఎదుగుదలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో వస్తోన్న సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికే ఈ కీలక నిర్ణయం తీసుకుంది.బ్యాంకాక్ నగరం తనకు ఎంతో ఇష్టమని అక్కడి జీవనశైలి తనను ఎంతగానో ఆకర్షించిందని అవికా వెల్లడించింది. అయితే నివాసం బ్యాంకాక్‌కు మారినంత మాత్రాన భారతీయ చిత్ర పరిశ్రమకు దూరం కావడం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం అవిక చేతిలో కొన్ని బాలీవుడ్ ప్రాజెక్టులున్నాయి. షూటింగ్స్ ఉన్నప్పుడు ఇండియాకు రావడం, పని ముగిశాక మళ్ళీ బ్యాంకాక్ వెళ్లడం వంటి షటిల్ సర్వీస్ కొనసాగిస్తానని తెలిపింది. ప్రస్తుతం ఉన్న డిజిటల్ యుగంలో పని చేయడానికి భౌగోళిక సరిహద్దులు అడ్డంకి కాదని ఎక్కడి నుంచైనా కథా చర్చల్లో పాల్గొనవచ్చని అభిప్రాయపడింది.

అమ్మడు నటిగానే కాక నిర్మాతగా కూడా తన ముద్ర వేసింది. థాయ్‌లాండ్‌లో నివసించడం వల్ల అక్కడి చిత్ర పరిశ్రమతో పాటు, అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకోవడం సులభ మవుతుందని భావిస్తోంది. భవిష్యత్తులో భారతీయ ,థాయ్ సినిమాల మధ్య కొలాబరేషన్స్ తీసుకురావాలనే ఆలోచన ఉన్నట్లు తెలిపింది. అక్కడి మేకర్స్‌తో చర్చలు జరపడానికి కొత్త తరహా కంటెంట్‌ను రూపొందించడానికి బ్యాంకాక్ కేంద్రంగా ఉండటం కలిసొస్తుందని భావిస్తోంది. అలాగే బ్యాంకాక్‌లో ఉండటం వల్ల కొంత ప్రశాంతత , స్వేచ్ఛ లభిస్తుందని అంటోంది.

నిరంతరం కెమెరాల మధ్య గడిపే నటీనటులకు ఇలాంటి మార్పు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది. కొత్త వాతావరణం, కొత్త సంస్కృతి తనలోని సృజనాత్మకతను మరింత పెంచుతాయి. అవిక నిర్ణయానికి కుటుంబ సభ్యులు సన్నిహితుల నుండి పూర్తి మద్దతు లభించినట్లు తెలిపింది. ఈ మార్పు కెరీర్‌లో ఓ కొత్త అధ్యాయమని, అంతర్జాతీయ వేదికలపై భారతీయ నటిగా రాణించాలనే తన కల నిజం కావడానికి ఇదొక గొప్ప అడుగుగా అభివర్ణించింది. థాయ్ భాషా చిత్రాల్లో నటించే అవకాశాలను కూడా అవిక పరిశీలిస్తుంది. భారతీయ సినిమాల్లో నటిస్తూనే ఆసియా మార్కెట్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలన్నది అమ్మడి ప్లాన్. అవికా గోర్ తీసుకున్న ఈ నిర్ణయం నేటి తరం నటీనటుల గ్లోబల్ ఆలోచనా దృక్పథానికి అద్దం పడుతోంది. ఒకే పరిశ్రమకు పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను ఒడిసిపట్టుకోవడంలో అవికా అడ్వాన్స్ గా ఆలోచిస్తుంది.



సాక్షి మాలిక్ అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో తలదాచుకుంది

## డిప్రెషన్ వల్ల ప్రయోజనాలా? 'పూరి మ్యూజింగ్స్'లోతైన విశ్లేషణ!



సాధారణంగా డిప్రెషన్ అనగానే అది ఒక చెడు స్థితి అని.. దానివల్ల నష్టాలే ఉంటాయని మనమందరం భావిస్తాం. అయితే ఈ వేగవంతమైన ప్రపంచంలో అప్పుడప్పుడు ఎదురయ్యే తక్కువ స్థాయి డిప్రెషన్ వల్ల కొన్ని ఊహించని ప్రయోజనాలు కూడా ఉన్నాయని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డిప్రెషన్ మనల్ని శారీరకంగా మానసికగా కాస్త -స్లో డౌన్- చేస్తుంది. ఈ నిశ్శబ్దం మన గురించి మనం లోతుగా ఆలోచించుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుంది ఇదే విషయాన్ని దర్శకుడు పూరి జగన్నాథ్ తన పూరి మ్యూజింగ్స్ లో ఎంతో స్పష్ఠంగా వివరించిన తీరు ఆకట్టుకుంది. డిప్రెషన్ ఫేస్‌లో ఉన్నప్పుడు మనం సాధారణంగా స్నేహితులను కలవడం మానేసి ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతాం. ఈ మూడ్ ఆఫ్ స్థితి మనల్ని-డీప్ థింకింగ్- వైపు నడిపిస్తుంది. మన అలవాట్లు ఏమిటి? మన సంబంధాలు ఎలా ఉన్నాయి? మనం వెళ్తున్న దారి సరైనదేనా? అని మనల్ని మనం ప్రశ్నించుకునేలా చేస్తుంది. ఈ క్రమంలో మన జీవితం గురించి మనం అత్యంత నిజాయితీగా ఒక విశ్లేషణ చేసుకునే అవకాశం లభిస్తుంది.ముఖ్యంగా ఈ సమయంలో మనిషిలో-అనలిటికల్ పవర్- పెరుగుతుంది. సమాజంలో ఇతరులతో పాటు మనం కూడా చేస్తున్న పొరపాట్లు ఏమిటో ఈ దశలో స్పష్టంగా అర్థమవుతాయి. మన వ్యక్తిత్వంలోని లోపాలను సరిదిద్దుకోవడానికి, సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఈ ఆత్మపరిశీలన ఒక పునాదిలా పనిచేస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే.. భవిష్యత్తులో మనం మరింత దృఢంగా ఎదగడానికి ఇది ఒక లెర్నింగ్ ఫేస్‌లా ఉపయోగపడుతుంది.

అయితే ఇవన్నీ చదివాక డిప్రెషన్ చాలా మంచిది కదా అని అనుకుంటే పొరపాటే. దీనివల్ల లాభాలు ఉన్నా. అది పరిమితి దాటితే అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. డిప్రెషన్ వల్ల నిద్ర కరువవ్వడం, విపరీతమైన ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. మానసిక వేదన పెరిగేకొద్దీ అది మనిషిని నిస్తేజంగా మార్చివేస్తుంది.. కాబట్టి దీనిని ప్రాథమిక దశలోనే గుర్తించి నియంత్రించడం ముఖ్యం.

తక్కువ స్థాయిలో ఉండే డిప్రెషన్ లేదా బాధ మనల్ని మనం మార్చుకోవడానికి తోడ్పడవచ్చు కానీ.. అది మరీ ఎక్కువైతే మాత్రం హానికరంగా మారుతుంది. జీవితంలో ప్రతి విషయంలోనూ సమతుల్యత పాటించడం చాలా అవసరం. బాధ కలిగినప్పుడు కుంగిపోకుండా... ఆ సమయాన్ని మన తప్పులను సరిదిద్దుకోవడానికి వాడుకుంటూనే.. మానసిక ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలనేది పూరి మ్యూజింగ్స్ సారాంశం. పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో ఒక భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి -స్లమ్‌డాగ్ - 33 టెంపుల్ రోడ్- అనేది టైటిల్. ఈ సినిమా షేపప్ అవుతున్న విధానంపైనా, దర్శకుడు పూరి పైనా సేతుపతి ఇప్పటికే ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. కొంత గ్యాప్ తర్వాత పూరి సరైన బ్లాక్ బస్టర్ కొట్టాలనే కసితో ఉన్నారు.